కాత్యాయినీ.. మము కరుణించు తల్లీ!



ఆత్మకూరులో కాత్యాయనీ దేవిగా అమ్మవారు

మహానంది: మహానందిలో కొలువైన కామేశ్వరీదేవి అమ్మవారు మంగళవారం రాత్రి కాత్యాయని దుర్గగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు రవిశంకర అవధాని, ప్రధాన అర్చకులు మామిళ్లపల్లి అర్జునశర్మ, రుత్వికులు ఉదయం నుంచి రాత్రి వరకు విశేష పూజలు చేపట్టారు. స్థానిక అలంకార మండపంలో సహస్రదీపాలంకరణ పూజల తర్వాత కాత్యాయనిదుర్గగా దర్శనమిచ్చిన అమ్మవారిని అశ్వవాహనంపై కొలువు చేసి గ్రామోత్సవం నిర్వహించారు. ఏఈఓ వై.మధు దంపతులతో పాటు ఉభయదాతలు, టెంపుల్ పర్యవేక్షకులు శశిధర్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్‌లు శ్రీనివాసులు, హరినాథ్ పాల్గొన్నారు.

● **ఆత్మకూరు:** కాత్యాయనీ కరుణ కోసం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దసరా శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా ఆత్మకూరు పట్టణంలోని చౌడేశ్వరీదేవి ఆలయంలో అమ్మవారిని పూజారులు కాత్యాయినీదేవిగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అలాగే శివాలయం పార్వతీమాత మహాదేవిగౌరీగా, అంబాభవానీ, దుర్గాదేవి ఆలయాలతోపాటు వెంకటేశ్వరస్వామి, ఆంజనేయస్వామి ఆలయాల్లో అమ్మవారు వివిధ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.



భక్తులకు దర్శనమిస్తున్న అమ్మవారు

బండిఆత్మకూరులో..

బండిఆత్మకూరు: మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన గంగ ఉమా సమేత ఓంకారేశ్వరాలయంలో అమ్మవారు మహాలక్ష్మిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి భక్తులు కుంకుమార్చన, స్వామి వారికి పంచామృత అభిషేకం పూజలు జరిగాయి.

వెలుగోడులో..

వెలుగోడు: పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రుల్లో భాగంగా మంగళవారం గాయత్రీ దేవి అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చారు. అమ్మవారికి పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలాగే వేల్పనూరులోని అంకాల పరమేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారు కాత్యాయనీదేవి అలంకరణలో దర్శనమిచ్చారు.



గాయిత్రీదేవి అలంకరణలో అమ్మవారు



మహాలక్ష్మిదేవి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

నందికొట్కూరులో..

నందికొట్కూరు: మండల కేంద్రంలోని వాసవీ కన్యకా పరమేశ్వర ఆలయంలో అమ్మవారు మహాలక్ష్మిదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఆర్య వైశ్యులతోపాటు భక్తులు పెద్దఎత్తున పాల్గొని పూజలు నిర్వహించారు. ఉదయం 7 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, రుత్విగ్వరణం, కలశ స్థాపన అభిషేక పారాయణలు, జపాలు, మంగళహారతి సాయంత్రం జపాలు, షోడసోపచార పూజ, స్వస్తి, హారతి, సాంస్కృతిక తదితర కార్యక్రమాలు చేపట్టారు.



చాముండేశ్వరీదేవి అలంకరణలో చౌడేశ్వరీమాత

● **పాములపాడు:** స్థానిక చౌడేశ్వరీ మాత ఆలయంలో మంగళవారం లక్ష్మీదేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. దసరా నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి భక్తులు గణపతి పూజ, కుంకుమార్చన, సహస్రనామావళి, పంచామృతాభిషేకాలతో ప్రత్యేక పూజలు చేశారు.

● **మిడుతూరు:** స్థానిక కన్యకా పరమేశ్వరి, చౌడేశ్వరిదేవి ఆలయాల్లో అమ్మవార్లు మహాలక్ష్మీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. వేదపండితులు సుబ్రహ్మణ్యశర్మ ఆధ్వర్యంలో అమ్మవార్లకు కుంకుమార్చన, పుష్పార్చన, అభిషేకం, సహస్ర విష్ణుపారాయణం తదితర పూజలను నిర్వహించారు

కొత్తపల్లిలో..

కొత్తపల్లి: మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన కొలనుభారతి దేవి క్షేత్రంలో దేవి నవరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. అమ్మవారు ఐదవ రోజు ఆశ్వీయుజ శుద్ధ షష్టి మంగళవారం రోజున శ్రీ మహాగౌరి దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. సరస్వతీదేవి అమ్మవారిని పట్టువస్త్రాలతో అలంకరించి ప్రాతఃకాలం నుంచే అమ్మవారికి విశేష పూజలు చేశారు. అక్కడే ఉన్న శ్రీ చక్రానికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అలాగే సంగమేశ్వరంలోనూ లలితా దేవి అమ్మవారు భక్తులచే అభిషేకాలు, అర్చనలు, మంగళహారతులు వంటి ప్రత్యేక పూజలు అందుకున్నారు.



సంగమేశ్వరంలో లలితాదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

దరఖాస్తుల ఆహ్వానం

ఆత్మకూరు/కొత్తపల్లి: స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న కార్యకర్తలు, ఆయా పోస్టులకు అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి వి.లీలావతి మంగళవారం ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రుద్రకోడూరుగూడెంలో మినీ కార్యకర్త-1 ఎస్టీ (చెంచు), పెచ్చెర్వు గూడెంలో మినీ కార్యకర్త-1 ఎస్టీ (చెంచు), ఆత్మకూరు-19 అంగన్‌వాడీ కేంద్రంలో -1 (ఓసీ జనరల్ 6వ వార్డు), ఆత్మకూరు-22వ కేంద్రంలో-1 (బీసీ-బీ 3వ వార్డు), బోధనం కేంద్రంలో 1 (ఓసీ జనరల్), బండిఆత్మకూరు-1వ కేంద్రంలో -1 (ఓసీ జనరల్), బండిఆత్మకూరు-2వ కేంద్రంలో 1 (ఈడబ్ల్యూఎస్), బరకల కాంచి కేంద్రంలో-1 (ఎస్టీ), సీతారామాపురం-2వ కేంద్రంలో 1 (బీసీ-సీ), మసీదుపురం-2వ కేంద్రంలో 1 (ఓసీ-జనరల్), గాజులపల్లి-1వ కేంద్రంలో 1 (ఓహెచ్ జనరల్), శ్రీశైలం-6వ కేంద్రంలో 1 (ఎస్సీ) చొప్పున మొత్తం పది అంగన్‌వాడీ సహాయకురాల పోస్టులు, రెండు అంగన్‌వాడీ మినీ కార్యకర్తల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు.

నందికొట్కూర్ ఐసీడీఎస్ పరిధిలో..

నందికొట్కూరు: నియోజకవర్గంలోని ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల హెల్పర్ పోస్టులకు 10వ తరగతి ఉత్తీర్ణులైన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీఓ కోటేశ్వరమ్మ తెలిపారు. మంగళవారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ జూపాడుబంగ్లా మండలంలోని పి.లింగాపురం బీసీ-బీ, పగిడ్యాల మండలం ప్రాతకోట గ్రామంలో సెంటర్-4 బీసీ-సీ, లక్ష్మాపురంలో 1 బీసీ-డీ, మిడుతూరు మండలం సున్నంపల్లి గ్రామంలో ఈడబ్ల్యూఎస్, నందికొట్కూరు మండలం బొల్లవరం 1లో ఓసీ, బిజినవేముల 1లో ఎస్సీ, నందికొట్కూరు 30వ సెంటర్‌కు ఎస్సీ, పాములపాడు మండలం శాంతినిలయం ఓసీ అభ్యర్థినులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

క్లుప్తంగా

మహానందీశ్వరుడి సన్నిధిలో రాజంపేట ఎమ్మెల్యే



తీర్థప్రసాదాలు అందిస్తున్న వేదపండితులు రవిశంకర అవధాని

మహానంది: మహానందీశ్వరస్వామి సన్నిధిలో రాజంపేట ఎమ్మెల్యే అమర్‌నాథ్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పూజలు నిర్వహించుకున్నారు. ముందుగా వారికి ఆలయ ఏఈఓ వై.మధు, వేదపండితులు రవిశంకర అవధాని స్వాగతం పలికారు. అనంతరం కామేశ్వరీదేవి, మహానందీశ్వరస్వామిని దర్శించుకున్నారు. స్థానిక యాగశాలలో వారికి స్వామి, అమ్మవారి ప్రసాదాలు అందించి వేదాశీర్వచనం చేశారు.

రేషన్ బియ్యం పట్టివేత



రైస్ మిల్లులో సోదాలు నిర్వహిస్తున్న ఎస్ఐ, రెవెన్యూ అధికారులు

వెలుగోడు: పట్టణంలోని జగదాంబ రైస్ మిల్లులో రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ విష్ణునారాయణ తెలిపారు. సమాచారం మేరకు ఆదివారం దాడులు నిర్వహించి రైస్ మిల్లులో సోదాలు చేశామన్నారు. 40కేజీల బస్తాలు 16, 50కేజీల బస్తాలు 4 స్వాధీనం చేసుకుని రెవెన్యూ అధికారులకు అప్పగించామన్నారు. లాలం రమేష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. సోదాల్లో డిప్యూటీ తహసీల్దార్లు బూర్గన్న, చంద్రశేఖర్, సీఎస్ డీటీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

మహానందీశ్వర దంపతులకు సహస్రదీపాలంకరణ



మహానందిలో సహస్రదీపాలంకరణ పూజలు

మహానంది: మహానందిలో కొలువైన కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామి దంపతులకు మంగళవారం రాత్రి సహస్రదీపాలంకరణ పూజలు కనులపండుగగా జరిగాయి. ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు బ్రహ్మశ్రీ చెండూరి రవిశంకర అవధాని, ప్రధాన అర్చకులు మామిళ్లపల్లి అర్జున శర్మ, పండితులు, రుత్వికులు ప్రత్యేక పూజలు చేశారు. ఏఈఓ ఎరమల మధు, టెంపుల్ పర్యవేక్షకుడు శశిధర్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్లు హరినాథ్, శ్రీనివాసులు, భక్తులు పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధికి ప్రజలు సహకరించాలి



స్థానికుల సమస్యలు తెలుసుకుంటున్న మున్సిపల్ కమిషనర్ బేబి

నందికొట్కూరు: చెత్తచెదారం ఎక్కడ పడితే అక్కడ వేయకుండా పారిశుధ్య సిబ్బందికి అందజేసి పట్టణ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ బేబి ప్రజలను కోరారు. మంగళవారం 16వ వార్డులో వైస్ చైర్మన్ రబ్బానీతో కలిసి ఆమె పర్యటించారు. కూరగాయల మార్కెట్, ముబారక్ ఫంక్షన్ హాల్ చుట్టూ చెత్త చెదారం, మురుగునీరు నిల్వ ఉండటంతో తొలగించేందుకు సిబ్బందిని ఆదేశించారు. కుండీలలోనే చెత్తను వేయాలని స్థానికులకు సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని రోగాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

వైద్యాధికారిణిపై విచారణ



వైద్యాధికారిణి పి.అజలిని విచారిస్తున్న విచారణ బృందం

చాగలమర్రి: మండల కేంద్రంలోని ప్రభుత్వ పీహెచ్‌పీ వైద్యాధికారిణి పి.అంజలిపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో అధికారులు విచారణ చేపట్టారు. వైద్యాధికారిణి అంజలి డీడీఓగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి హెచ్‌డీఎస్ సమావేశం నిర్వహించలేదని, ఆసుపత్రి ఆవరణలోని చెట్లను అధికారుల అనుమతి లేకుండా తొలగించారని, 26 మందికి ఆరోగ్య ఆసరా పథకం డబ్బులు చెల్లించలేదని డీఎంఎహెచ్‌ఓకు ఫిర్యాదులు అందాయి. వారి ఆదేశాల మేరకు మంగళవారం డిప్యూటీ డీఎంహెచ్‌ఓ శారదాబాయి, డీబీసీఎస్ వైద్యాధికారిణి మాధవీలత, డీఐఏ వైద్యాధికారిణి ప్రసన్నలక్ష్మితో కూడిన బృందం ఆస్పత్రికి చేరుకుని విచారణ చేపట్టారు. అన్ని విషయాలు ఆరా తీశామని, నివేదికను డీఎంహెచ్‌ఓకు సమర్పిస్తామని త్రిసభ్య కమిటీ సభ్యులు తెలిపారు.

మొక్కజొన్నకు గిట్టుబాటు ధర కల్పించాలి



తడిసిన మొక్కజొన్న ధాన్యం పరిశీలిస్తున్న డాక్టర్ దారా సుధీర్

● వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయ కర్త డాక్టర్ దారా సుధీర్

నందికొట్కూరు: మొక్కజొన్న దిగుబడులకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ దారా సుధీర్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణ సమీపంలో తడిసిన మొక్కజొన్న ధాన్యాన్ని ఆయన పరిశీలించిన రైతులతో మాట్లాడారు. కోత కోసం కుప్ప నూర్చి ఆరబెట్టుకున్న దిగుబడులు వర్షాలకు తడిసిపోయాయన్నారు. అసలే ధర అంతంత మాత్రంగా ఉందని, తడిసి ధాన్యాన్ని వ్యాపారులు కొనేందుకు ముందుకు రావడం లేదని, ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరతో కొనుగోలు రైతులకు అండగా నిలవాలని కోరారు. ఈయన వెంట పార్టీ పట్టణ అధ్యక్షులు మన్సూర్, కౌన్సిలరు మంగళి కృష్ణ, నాయకులు జబ్బార్, ఉపేంద్రారెడ్డి, కోకిల రమణారెడ్డి, గోవిందరెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, లడ్డూ, నూర్ అహ్మద్ పాల్గొన్నారు.

మత్తుపదార్థాలకు బానిసలు కావొద్దు

కొత్తపల్లి: మత్తుపదార్థాలకు బానిసలు కావొద్దని ఆత్మకూరు డీఎస్పీ రామాంజినాయక్ యువతకు సూచించారు. మంగళవారం రాత్రి మండల పరిధిలోని శివపురం గ్రామంలో ప్రజలతో మాట్లాడారు. మత్తుపదార్థాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. సమాజంలో యువత పాత్ర ఎంతో కీలకమన్నారు. అటువంటి యువత గంజాయి, మద్యం తదితర మత్తుపదార్థాలకు బానిసలు అవుతుండటం ఆందోళనకరమన్నారు. యువత తప్పుడు మార్గంలో నడవకుండా తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలన్నారు. మైనర్లకు, లైసెన్స్‌లేని వారికి వాహనాలు ఇవ్వకూడదని హెచ్చరించారు. ఓటీపీ ఫ్రాడ్స్, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆయన వెంట ఆత్మకూరు రూరల్ సీఐ సురేష్‌కుమార్ రెడ్డి, ఎస్ఐ ఎం.కేశవలు పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న డీఎస్పీ రామాంజి నాయక్

ఎత్తు బెడ్ల విధానంలో సోయాచిక్కుడు సాగు

నందికొట్కూరు: ఎత్తుబెడ్ల విధానంలో సోయాచిక్కుడు సాగు చేయవచ్చని కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త రమణయ్య సూచించారు. మంగళవారం మండల పరిధిలోని శాతనకోట గ్రామంలోని రైతులకు సోయాచిక్కుడు పంట సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్రీయ విధానంలో సోయాచిక్కుడు పంటను సాగు చేస్తే అధిక దిగుబడి వస్తుందన్నారు. శాతనకోట గ్రామంలోనే 250 ఎకరాల్లో వర్షాధారం కింద సోయాచిక్కుడు సాగు అయ్యిందన్నారు. నూతన వ్యవసాయ విధానాలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని కోరారు. నూనె గింజల సాగుపై రైతులు దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో ఏడీఏ విజయశేఖర్, ఏఓ షేక్ షేక్షావలి, శాస్త్రవేత్తలు సుధాకర్, బాలరాజు, రవిగౌడ్, డీఆర్‌సీఏ హేమలత, విజయ్ పాల్గొన్నారు.

నిత్యావసరాల ధరలు తగ్గించాలి



మాట్లాడుతున్న రత్నమయ్య

బండిఆత్మకూరు: నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని సీపీఎం మండల ప్రధాన కార్యదర్శి రత్నమయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోజురోజుకూ నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్నా కేంద్ర, రాష్ట్ర పభుత్వాలు పట్టించుకోవడంతో సామాన్య, మధ్య తరగది ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి ధరల నియంత్రణ పాటించాలని కోరారు. అంతకుముందు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరీ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీను, మిడుతూరి పుల్లయ్య, సర్దార్‌బాషా, జుబేదా, గంగాధర్ రెడ్డి, జయమ్మ పాల్గొన్నారు.

చెక్కు పంపిణీ

ఆత్మకూరు: మృతిచెందిన పీఎంజేజేబీవై లబ్ధిదారు కుటుంబానికి మంజూరైన రూ. 2లక్షల చెక్కును బ్యాంకు సీనియర్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ మంగళవారం అందజేశారు. స్థానిక బ్రాంచ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని కురుకుంద గ్రామానికి చెందిన రాణెమ్మ భర్త ఇటీవల మృతి చెందాడన్నారు. అతడు ఏడాదికి రూ.436 ప్రీమియం చెల్లించి ఉండటంతో రూ.2 లక్షల బీమా మంజూరైందన్నారు. చెక్‌ను రాణెమ్మకు అందించారు. సీఎఫ్ఎల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి ఆంజనేయులు, ఆర్థిక అక్షరాస్యతా కేంద్రం ప్రాజెక్ట్ మేనేజర్ అశోక్‌కుమార్, జిల్లా కో - ఆర్డినేటర్ నబిరసూల్, కౌన్సిలర్లు శంకరయ్య, విజయరాజు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



మహిళకు చెక్కు అందజేస్తున్న సీనియర్ మేనేజర్ ప్రవీణ్ కుమార్

ఆకట్టుకున్న కళాకారుల ప్రదర్శనలు

మహానంది: నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహానందికి చెందిన కళాకారులు ప్రదర్శించిన నృత్యాలు, అమ్మవారి వేషధారణలు ఆకట్టుకున్నాయి. కళాకారులను ఆలయ ఏఈఓ మధు, వేదపండితులు రవిశంకర అవధాని అభినందించారు.

మహానందిలో వర్షం

మహానంది: మహానంది పుణ్యక్షేత్రంతోపాటు సమీప గ్రామాల్లో మంగళవారం సాయంత్రం వర్షం కురిసింది. తమ్మడపల్లె, బొల్లవరం గ్రామాల పరిధిలో ఆరబెట్టుకున్న మొక్కజొన్న ధాన్యం తడిసిపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

కాంప్లెక్స్ ఎరువులు వాడండి

వెలుగోడు: కాంప్లెక్స్ ఎరువులు వాడాలని ఏఓ పవన్‌కుమార్ రైతులకు సూచించారు. మండలంలోని వేల్పనూరు గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఏఓ మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు మట్టి పరీక్షల ఫలితాల ఆధారంగా ఎరువులు వాడాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సర్దార్ మియా పాల్గొన్నారు.

● **బండిఆత్మకూరు:** మండలంలోని లింగాపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఎంఏఓ స్వాతి పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు.

ఎమ్మెల్యేకు వినతుల వెల్లువ

పాములపాడు: స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎమ్మెల్యే జయసూర్యకు పలువురు వినతులు అందజేశారు. పొలాలు ఆన్‌లైన్‌లో నమోదు కాలేదని, గ్రామాల్లో ప్రధాన రహదారులు ఆక్రమణలకు గురయ్యాయని, అర్హత ఉన్నా పింఛన్లు అందడం లేదని బాధితులు ఆయనకు విన్నవించుకున్నారు. డిప్యూటీ తహసీల్దార్ పఠాన్‌బాబు, ఎంపీడీఓ చంద్రశేఖర్, మండల వ్యవసాయాధికారి ఫణీశ్వరరెడ్డి, ఎంఈఓ బాలాజీనాయక్, ఏపీఓ విమలమ్మ, ఏపీఎం ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

జూపాడుబంగ్లా: మండలంలోని పలువురు పంచాయతీ కార్యదర్శులు మంగళవారం బాధ్యతలకు స్వీకరించారు. అలాగే కొందరు బదిలీపై వెళ్లారు. తరిగోపుల పీఎస్ శాంతయ్య బ్రాహ్మణకొట్కూరు, మండ్లెం పీఎస్ సీ.విజయ్‌కుమార్ కర్నూలు మండలం పర్ల, 80బన్నూరు పీఎస్ సామేలు మిడుతూరు మండలం చెరుకుచెర్ల, తూడిచెర్ల పీఎస్ బి.విజయకుమార్ ఆత్మకూరు మండలం సిద్దాపురం పంచాయతీలకు బదిలీ అయ్యారు. వారి స్థానాలతో పాటు ఖాళీగా ఉన్న తంగడంచ పంచాయతీకి లక్ష్మణస్వామి, మండ్లెంకు సుబ్బారెడ్డి, తాటిపాడుకు తిప్పన్న, 80బన్నూరుకు నిర్మలమ్మ, తరిగోపులకు విజయలక్ష్మి, పారుమంచాలకు ఎస్.షాలుబాషా, తూడిచెర్లకు పుల్లయ్యలను ప్రభుత్వం నియమించడంతో వారు బాధ్యతలు చేపట్టినట్లు ఎంపీడీఓ గోపికృష్ణ తెలిపారు.

ఆధునిక పద్ధతులు పాటించండి

పగిడ్యాల: ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించాలని మండల వ్యవసాయ అధికారి జ్యోతుకుమార్ రైతులకు సూచించారు. మంగళవారం పాత, కొత్తముచ్చుమర్రి గ్రామాల పరిధిలోని పొలాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాలు నిర్వహించారు. మొక్కజొన్న పంటకోతలు, నూర్పిళ్లలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన వివరించారు.

రసాయన ఎరువులు తగ్గించుకోవాలి

జూపాడుబంగ్లా: రైతులు అధిక మోతాదులో రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందుల వాడకం తగ్గించుకోవాలని మండల వ్యవసాయ అధికారి కృష్ణారెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని తర్తూరు, జూపాడుబంగ్లా గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించి తక్కువ పెట్టుబడితో అధికదిగుబడులు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో హార్టికల్చర్ టెక్నికల్ అధికారి కాశీవిశ్వనాథం పాల్గొన్నారు.

సలహాలు పాటించాలి

కొత్తపల్లి: సాగులో వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని ఆత్మకూరు వ్యవసాయ సహాయ సంచాలకులు బి.ఆంజనేయ రైతులకు సూచించారు. మంగళవారం దుద్యాల, కొక్కెరంచ గ్రామాల రైతుల సాగు చేసిన పొలాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఖరీఫ్ పంటలు చివరి దశలో ఉన్నాయని, రబీ సీజన్‌కు రైతులు సన్నద్ధం కావాలని ఆయన సూచించారు. విత్తన శుద్ధి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కొక్కెరంచ గ్రామ సర్పంచు విష్ణువర్ధన్ రెడ్డి, మండల వ్యవసాయాధికారి మహేష్, ఉద్యానశాఖాధికారి చందన, పట్టుపరిశ్రమ శాఖాధికారి లింగమూర్తి పాల్గొన్నారు.

సస్యరక్షణతోనే అధిక దిగుబగుడులు

మిడుతూరు: సస్యరక్షణతోనే అధిక దిగుబడులు సాధించవచ్చని ఏఓ పీరునాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రం సమీపంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ రైతులు రసాయన మందుల వాడకం తగ్గించి సేంద్రియ వ్యవసాయంపై దృష్టి పెట్టాలన్నారు. కంది, మిరప, మినుము తదితర పంటలను ఆశించే చీడపీడల నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.



కొక్కెరంచ పొలాల్లో రైతులతో మాట్లాడుతున్న ఏడీఏ ఆంజనేయ

మద్యం షాపులకు నిర్భయంగా దరఖాస్తు చేసుకోండి

పాములపాడు: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన పాలసీ ప్రకారం.. మద్యం షాపులను దక్కించుకునేందుకు ఆసక్తి గల వారు నిర్భయంగా దరఖాస్తు చేసుకోవచ్చని నంద్యాల జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రాముడు సూచించారు. మంగళవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఎక్సైజ్ సీఐ కిషోర్‌కుమార్‌తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 9వ తేదీతో దరఖాస్తు ప్రక్రియ ముగుస్తుందన్నారు. దరఖాస్తుల స్వీకరణకు ఆత్మకూరు ఎక్సైజ్ కార్యాలయంలో రెండు కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎలాంటి ఒత్తిళ్లకు భయపడకుండా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానంలో రూ.2 లక్షల డిమాండ్ డ్రాఫ్ట్, ఆధార్ కార్డు, ఫోటోతో దరఖాస్తులు చేసుకోవచ్చని చెప్పారు.అలాగే ఒక వ్యక్తి ఎన్ని దుకాణాలకైనా దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. లక్కీడిప్ ద్వారా పారదర్శకంగా షాపుల కేటాయింపు ఉంటుందని చెప్పారు. సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నంద్యాల జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రాముడు

కుష్టు వ్యాధిగ్రస్తుల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

చాగలమర్రి: కుష్టు వ్యాధిగ్రస్తుల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని డీడీఎంహెచ్ శారదాబాయి ఆశ కార్యకర్తలకు సూచించారు. ఆశ డేను సందర్భంగా మంగళవారం స్థానిక పీహెచ్‌సీలోని సమావేశ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కుష్టు వ్యాధి గ్రస్తులను గుర్తించి వారికి అంగవైకల్యం రాకుండా వైద్య సేవలు అందించాలన్నారు. 19 ఏళ్ల నుంచి 60 ఏళ్ల వారికి బీసీజీ వ్యాక్సిన్ వేయాలని సూచించారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల నివారణకు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో డీఐఓ ప్రసన్నలక్ష్మి, డీబీసీఎస్ మాధవీలత, ఎంపీహెచ్ఓ జగదీశ్వరప్పా, సీహెచ్ఓ రవణమ్మ పాల్గొన్నారు.

వన్య ప్రాణులను వేటాడొద్దు

రుద్రవరం: వన్య ప్రాణులను వేటాడటం మానుకొని, వాటి సంరక్షణకు పాటుపడాలని అటవీ అధికారులు ప్రజలకు సూచించారు. మండల పరిధిలోని తిప్పారెడ్డిపల్లెలో మంగళవారం అటవీ అధికారులు వన్య ప్రాణి వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫారెస్టర్లు శ్రీనివాసరెడ్డి, రాణెమ్మ మాట్లాడుతూ రిజర్వ్ ఫారెస్టు సరిహద్దుల్లో కొందరు తమ పంట సంరక్షణ కోసం వలలు వేయడం, మరి కొందరు వేటాడటం వంటివి చేయవద్దని చెప్పారు. అలాగే అడవికి నిప్పు పెట్టవద్దని, ఎక్కడ పడితే అక్కడ ఆహార పదార్థాలు వేయవద్దని సూచించారు. కార్యక్రమంలో ఎఫ్‌బీఓలు నరసింహ్మారెడ్డి, సురేంద్రగౌడ్ తదితరులు ఉన్నారు.



తిప్పారెడ్డిపల్లెలో వన్యప్రాణి వారోత్సవాలు నిర్వహిస్తున్న అటవీ అధికారులు



సూపర్‌లీగ్‌కు ఎంపికైన జట్లు

హోరాహోరీగా సాగిన జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలు

నంద్యాల (న్యూటౌన్): పట్టణంలోని శ్రీ రామకృష్ణ కళాశాలల క్రీడా మైదానంలో మంగళవారం జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలు హోరాహోరీగా సాగాయి. సూపర్ లీగ్‌కు బాలుర ప్రీ క్వార్టర్ విభాగంలో రాజస్థాన్ జట్టుపై బీహార్, తెలంగాణ జట్టుపై ఢిల్లీ, ఉత్తరాఖండ్ జట్టుపై కేరళ జట్టు, హర్యానా జట్టుపై ఆంధ్ర ప్రదేశ్ జట్టు విజయం సాధించాయి. బాలికల విభాగంలో తెలంగాణ, ఢిల్లీ, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ పంజాబ్, ఆంధ్ర ప్రదేశ్, కేరళ, పశ్చిమ బెంగాల్ జట్లు విజయం సాధించి సూపర్ లీగ్‌కు చేరాయి.